నిధుల మంజూరుపై హర్షం

పెగడపల్లి, అక్టోబర్ 30: పెగడపల్లి నుంచి ఏడుమోటల పల్లి తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి సీఆర్ఆర్ నిధులు రూ.2 కోట్లు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చిత్రపటానికి కాంగ్రెస్ మండల నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు రాములుగౌడ్, మాజీ ఎంపీటీసీ రవీందర్, నాయకులు చాట్ల ప్రశాంత్, కడారి తిరుపతి, రవినాయక్, అంజయ్య, శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కోరుట్ల ఆర్డీవో బాధ్యతల స్వీకరణ

కోరుట్ల, అక్టోబర్ 30: కోరుట్ల ఆర్డీవోగా జివాకర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు కార్యాలయ ఉద్యోగులతోపాటు తహసీల్దార్ కిషన్ పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

హార్డ్‌కాపీలు సమర్పించాలి

జగిత్యాల రూరల్, అక్టోబర్ 30: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్లు గిరిజన విద్యార్థుల పెండింగ్ ఉపకార వేతనాలు (2017 నుంచి 2022 వరకు) కొత్త, రెన్యూవల్ యుటిలైజేషన్ సర్టిఫికెట్స్, దరఖాస్తులను వెరిఫికేషన్ పూర్తి చేసి హార్డ్‌కాపీలను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి (కరీంనగర్) కార్యాలయంలో అందజేయాలని ఇన్‌చార్జి గిరిజన అభివృద్ధి అధికారి సాయిబాబా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలకు కార్యాలయ పని వేళల్లో సంప్రదించాలని సూచించారు.

ఆలయాల నిర్మాణానికి విరాళం

మేడిపల్లి, అక్టోబర్ 30: భీమారం మండలం మన్నెగూడెం శివారులోని పల్లగుట్టపై గణపతి, రాముడు, వేణుగోపాలస్వామి, అయ్యప్ప, విజ్ఞేశ్వర స్వామి ఆలయాల నిర్మాణానికి మాజీ సర్పంచ్ తేలు నరేశ్ బుధవారం రూ. 5.16 లక్షల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు, మాజీ సర్పంచ్ గౌరి భూమయ్య, సభ్యులు చెన్నమనేని నర్సింగరావు, కట్కం రమేశ్, హనుమాండ్ల సతీశ్, కొండ కిషన్, చిరంజీవి, గంగాధర్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కులగణన చేపట్టాలి

జగిత్యాల, అక్టోబర్ 30: జనగణనలో కులగణన కూడా చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో బుధవారం బీసీ సంక్షేమ సంఘ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బీసీ మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు మారిశెట్టి సూర్యప్రకాశ్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

కోరుట్ల, అక్టోబర్ 30: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయ సమీపంలో రహదారిని ఆక్రమించి నిర్మించిన కట్టడాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం అధికారులు బుధవారం కూల్చివేశారు. వరంగల్ ఆర్డీఎంఏ, కోర్టు ఉత్తర్వుల మేరకు అక్రమ కట్టడాన్ని కూల్చివేసినట్లు అధికారులు తెలిపారు. అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామని హెచ్చరించారు. ఇక్కడ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం అధికారులు, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, తహసీల్దార్ ఇట్యాల వెంకటకిషన్, టౌన్ ప్లానింగ్, పోలీస్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

జగిత్యాల: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత చిత్రపటాలున్న ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, తదితరులు

కోరుట్ల: పట్టణంలో కేసీఆర్ కటౌట్‌కు పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, నాయకులు, కార్యకర్తలు

ప్రజలపై విద్యుత్ భారం మోపవద్దు

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
- జగిత్యాల, కోరుట్ల పట్టణాల్లో పార్టీ శ్రేణుల సంబురాలు
- తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత చిత్రపటాలకు పాలాభిషేకం

జగిత్యాల, అక్టోబర్ 30: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపవద్దని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ, విద్యుత్ చార్జీల పెంపు విషయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన మేరకు ఈఆర్‌సీ తలొగ్గిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 300 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్ వాడే వారికి రూ. 18,500 కోట్ల భారం మోపాలని చూసిందన్నారు. ఆ నాటకానికి తెరదించడానికి కేసీఆర్ నాయకత్వంలో కేటీఆర్ ఈఆర్‌సీ మీటింగ్‌కు హాజరై విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపవద్దని తమ అభిప్రాయాన్ని తెలియజేశారన్నారు. కేటీఆర్ విజ్ఞప్తి మేరకు విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకున్నందుకు జిల్లా బీఆర్ఎస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రజలపై భారం మోపాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ మాట్లాడుతూ, ప్రజల అభిప్రాయాన్ని ఈఆర్‌సీకి నివేదించి, రూ.18,500 కోట్ల భారం పడకుండా చూసిన కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరూ తెలంగాణకు కేసీఆరే శ్రీరామ రక్షగా భావిస్తున్నందున రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం, కేసీఆర్ సీఎం కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే విద్యుత్ భారం తప్పింది

కోరుట్ల, అక్టోబర్ 30: బీఆర్ఎస్ పోరాటంతోనే ప్రజలపై విద్యుత్ చార్జీల భారం తప్పిందని పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం పార్టీ శ్రేణులు నిర్వహించిన సంబురాల్లో ఆయన పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కటౌట్‌కు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ, బీఆర్ఎస్ సర్కార్ పదేళ్లలో ఏనాడు విద్యుత్ చార్జీలు పెంచలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే రూ. 18,500 కోట్ల విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై పెను భారం మోపేందుకు ప్రయత్నించిందన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపడుతూ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాలకు అనుగుణంగా ప్రతిపాదనలకు వ్యతిరేకంగా బహిరంగ విచారణలో పాల్గొని విద్యుత్ నియంత్రణ మండలిని ఒప్పించగలిగామని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ సర్కార్ ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతపై దృష్టి మళ్లించేందుకు కేసీఆర్ కుటుంబంపై కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. మూసీ నది ప్రక్షాళన పేరుతో దోచుకోవాలని చూస్తే బీఆర్ఎస్ ఊరుకోదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజా సమస్యలపై అవగాహన లేదన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా సీఎం కృషి చేయాలని, కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజేశ్, మైనార్టీ పట్టణాధ్యక్షుడు ఫహీం, మున్సిపల్ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, నాయకులు సింగిరెడ్డి నారాయణరెడ్డి, రణవేణి సత్యనారాయణ, సురేందర్, రాజ్‌కుమార్, అస్లాం, ఆనంద్, వాసిక్ ఉర్ రహ్మాన్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న అధికారులు

మేడిపల్లి, అక్టోబర్ 30: క్రీడలతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మేడిపల్లి మండలం వల్లంపల్లిలో బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14 బాలుర, బాలికలకు ఖోఖో పోటీలు నిర్వహించారు. బాలుర విభాగంలో పెద్దపల్లి, జగిత్యాల జట్లు, బాలికల విభాగంలో జగిత్యాల, కరీంనగర్ జిల్లా జట్లు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. ఇక్కడ హెచ్ఎం లక్ష్మీనర్సయ్య, బచ్‌పన్ స్కూల్ కరస్పాండెంట్ వెల్మ నవీన్‌రెడ్డి, మేడిపల్లి, భీమారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ఏనుగు రమేశ్‌రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నాయిని మమత, రవిగౌడ్, నాయకులు తదితరులు ఉన్నారు.

జిల్లా ప్రజలకు మాజీ మంత్రి దీపావళి శుభాకాంక్షలు

వెల్గటూర్, అక్టోబర్ 30: జిల్లా ప్రజలకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి

స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ అశోక్ కుమార్

గొల్లపల్లి, అక్టోబర్ 30: పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ అశోక్‌కుమార్ అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం ఆయన గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి, మాట్లాడారు. గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీసులు విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. గతంతో పోల్చితే నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు బాగుందని కొనియాడారు. స్టేషన్‌లో పెండింగ్ కేసులపై రివ్యూ చేశారు. ఇక్కడ డీఎస్పీ రఘుచందర్, ధర్మపురి సీఐ రామ్‌నర్సింహారెడ్డి, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐలు సతీశ్, ఉమాసాగర్, శ్రీధర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆర్డీవోకు ఆత్మీయ సత్కారం

కోరుట్ల రూరల్, అక్టోబర్ 30: కోరుట్ల ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన జివాకర్ రెడ్డిని కాంగ్రెస్ మండల, పట్టణాధ్యక్షులు కొంతం రాజం, తిరుమల గంగాధర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్డీవోకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. వారి వెంట నాయకులు ఉన్నారు.

వయోధికులకు జీవిత సాఫల్య పురస్కారం

జగిత్యాల టౌన్, అక్టోబర్ 30: తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టాస్కా) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వయోధికులకు జీవితకాల సాఫల్య పురస్కారాన్ని టస్కా రాష్ట్ర అధ్యక్షుడు పీ నర్సింహారావు ఆధ్వర్యంలో అందిస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన వారు సంబంధిత డాక్యుమెంట్లతో నవంబర్ 15లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. టస్కా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 11న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించే కార్యక్రమంలో జీవితకాల సాఫల్య పురస్కారం అందించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాల కోసం నంబర్‌లో (8074809095) సంప్రదించాలని సూచించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గంగారెడ్డి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల రూరల్, అక్టోబర్ 30: మండలంలోని జాబితాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు గంగారెడ్డి ఇటీవల హత్యకు గురికాగా, బాధిత కుటుంబాన్ని బుధవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పరామర్శించారు. గంగారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ స్వప్న-శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ ప్రియాంక-ప్రవీణ్, నాయకులు గంగారెడ్డి, ఆసిఫ్, గంగాధర్, స్పందన, స్వామిరెడ్డి, తదితరులున్నారు.

అదనపు కలెక్టర్ బాధ్యతల స్వీకరణ

జగిత్యాల, అక్టోబర్ 30: జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా బుధవారం బీఎస్ లత బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో కలెక్టర్ల బదిలీల నేపథ్యంలో జగిత్యాల అదనపు రాంబాబును బదిలీ చేస్తూ, ఆయన స్థానంలో బీఎస్ లతను ప్రభుత్వం నియమించింది.

మట్టి పాత్రల్లో దీపాలు వెలిగించాలి

మెట్‌పల్లి, అక్టోబర్ 30: పట్టణంలో స్వచ్ఛ దివాళి శుభ్ దివాళి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కల్పించారు. దీపావళి సందర్భంగా మట్టి ప్రమిదల్లో దీపాలు వెలిగించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు ప్రవీణ్‌కుమార్, విష్ణు, ముజీబ్, నిజాముద్దీన్, అశోక్, జనార్దన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మల్యాల, అక్టోబర్ 30: నూకపల్లి గ్రామ శివారులో జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారిపై కారు అతివేగంగా వచ్చి రోడ్డు పై నడుచుకుంటూ వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తి (50)ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రోడ్డుపై నుంచి మృతదేహాన్ని మల్యాల సీఐ నీలం రవి, ఎస్ఐ నరేశ్ తొలగించి అంబులెన్స్‌లో జగిత్యాల ఏరియా దవాఖానకు తరలించారు. కాగా, ప్రమాదానికి కారణమైన కారు ఆపకుండా వెళ్లినట్లు స్థానికులు తెలిపారు.

ఉపాధ్యాయుడికి సత్కారం

మేడిపల్లి, అక్టోబర్ 30: భీమారం మండలం వెంకట్రావుపేట జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మెండు మహేందర్ రెడ్డి ఉద్యోగ విరమణ పొందారు. బుధవారం మెండు మహేందర్‌రెడ్డి దంపతులను తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అనుమానమే పెనుభూతమై..

- భార్య గొంతునులిమి హత్య చేసిన భర్త

మల్లాపూర్, అక్టోబర్ 30: అనుమానంతో భార్య గొంతునులిమి భర్త హత్య చేసిన ఘటన మల్లాపూర్ మండలం వేంపల్లిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వెలుమల రమేశ్‌కు రాయికల్ మండలం అల్లీపూర్‌కు చెందిన సునీత(26)తో 2015లో వివాహమైంది. వీరికి కూతురు (8), కొడుకు (6) ఉన్నారు. రమేశ్ ఉపాధి కోసం కొన్నేండ్లుగా దుబాయ్ వెళ్లి వస్తున్నాడు. ఈ క్రమంలో నెల క్రితం స్వగ్రామానికి వచ్చాడు. అప్పటి నుంచి సునీతకు వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉందని అనుమానపడ్డాడు. దీంతో తరచూ ఆమెతో గొడవపడుతున్నాడు. బుధవారం సైతం దంపతులిద్దరూ గొడవపడ్డారు. ఈ క్రమంలో రమేశ్ క్షణికావేశానికి గురై సునీత ముక్కు, కండ్లపై తీవ్రంగా కొట్టాడు. అంతటితో ఆగకుండా ఆమె గొంతునులిమి హత్య చేశాడు. ఘటనా స్థలాన్ని మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు, కోరుట్ల సీఐ సురేశ్ బాబు, ఎస్ఐ కిరణ్‌కుమార్ పరిశీలించి, వివరాలు సేకరించారు. సునీత తండ్రి గంగరాజం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరం

కథలాపూర్, అక్టోబర్ 30 : విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని కథలాపూర్ ఎస్ఐ నవీన్‌కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మాస్ట్రో పాఠశాలలో ఏర్పాటు చేసిన 'ప్లే స్టేషన్', 'సెమినార్ హాల్'ను బుధవారం ఆయన ప్రారంభించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ప్రత్యేకంగా కొన్ని గంటల సమయం క్రీడలకు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆకుల రాజేశ్, ప్రధానోపాధ్యాయుడు రంజిత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో దీపావళి సందడి

జగిత్యాల, అక్టోబర్ 30: జిల్లా కేంద్రంలోని మార్కెట్‌లో బుధవారం దీపావళి సందడి నెలకొంది. ప్రమిదలు, బంతిపూలు, నోములకు సంబంధించిన పూజా సామగ్రి విక్రయించగా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కొనుగోలు చేశారు. కాగా, లక్ష్మీదేవి, గణపతి, ఏనుగు, నెమలి, ఆవు తదితర దేవతామూర్తుల ఆకృతిలో తయారు చేసిన ప్రమిదలను విక్రయించారు.

జగిత్యాల పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

జగిత్యాల అర్బన్, అక్టోబర్ 30: జగిత్యాల పట్టణాభివృద్ధి, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి పేర్కొన్నారు. జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ, పట్టణంలో చెత్త సేకరణకు 16 కొత్త ఆటోలను కొనుగోలు చేశామన్నారు. బీట్ బజార్‌లో నిర్మించిన ఇంటిగ్రేటేడ్ మార్కెట్‌కు రూ. 25 లక్షలు కేటాయించామన్నారు. కాగా, చెత్త సేకరణ కోసం 16 ఆటోలు కొనుగోలు చేసి వార్డులకు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ చైర్‌పర్సన్‌తో పాటు కమిషనర్, డీఈ, ఏఈలను కౌన్సిలర్లు సన్మానించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, ఆర్‌వో రాంమోహన్, డీఈ యాదగిరి, ఏఈలు శరణ్ తేజ, అనిల్, టీపీవో శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్నను దర్శించుకున్న నాగసాదువు

మల్యాల, అక్టోబర్ 30: కొండగట్టు ఆంజనేయస్వామిని బుధవారం ఓ మహిళా నాగసాదువు దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

కావలెను

jobs Apply Now!

★ కరీంనగర్ ప్రశాంత్‌నగర్ లోని హిమాలయ మినరల్ వాటర్ ప్లాంట్‌లో పనిచేయుటకు డ్రైవర్లు మరియు హెల్పర్లు (M/F) కావలెను. భోజనం+వసతి కల్పించబడును. సంప్ర॥ సెల్: 7981054327, 7093413912

NTK-335404

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సారంగాపూర్, అక్టోబర్ 30: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నాయకపుగూడెం, బట్టపల్లి, పోతారం, భీంరెడ్డి గూడెం, మ్యాడారం తండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం సహకార సంఘం అధికారులు, నాయకులు ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో సహకార సంఘ చైర్మన్ ఏలేటి నర్సింహా రెడ్డి, వైస్ చైర్మన్ పల్లపు బాపురాజు, నాయకులు గుర్రాల రాజేందర్ రెడ్డి, కొండ్ర రాంచందర్ రెడ్డి, రామారావు, ఎండీ ఇబ్రహీం, ఆనందరెడ్డి, నర్సింహ రెడ్డి, ప్రేమానందం, సీఈవో శివకుమార్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్, అక్టోబర్ 30: సిరిపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో నడికుడ, మొగిలిపేట, సిరిపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘం చైర్మన్ బద్దం అంజిరెడ్డి పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ దులూరి సుధాకర్, డైరెక్టర్లు శ్రీనివాస్, ప్రవీణ్, రవి, దమ్మయ్య, లక్ష్మి, గంగరాజం, సంపత్, స్వామి, చిన్నయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 30: జగ్గసాగర్‌లో రైతు పరస్పర సహాయ సహకార సంఘం (మ్యాక్స్), పాటిమీది తండాలో డీసీఎమ్మెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. పాటిమీది తండాలో వీడీసీ అధ్యక్షుడు, సేవాలాల్ మహారాజ్ బంజారా నియోజకవర్గ చైర్మన్ జరుపుల రవి, జరుపుల గోవింద్, లక్ష్మణ్, దేశాయి, నందు, సాగర్, జగ్గసాగర్‌లో ఏఈవో భూమేశ్వర్, నాయకులు ముదాం నర్సింహులు, పుల్ల జగన్, కొమ్ముల రాజ్‌పాల్, పాలెపు రాజేశ్ పాల్గొన్నారు.

రాయికల్, అక్టోబర్ 30: అల్లీపూర్ గ్రామంలో ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ మహ్మద్ అబ్దుల్ ఖయ్యుమ్ ప్రారంభించారు. కార్యదర్శి శేఖర్, ఏఈవో సుమలత, ప్యాక్స్ చైర్మన్ రాజలింగం, మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, అత్తినేని శంకర్, మోర వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు రాజన్న, రత్నాకర్ రావు, తిరుమల శంకర్, ఎంబరి వెంకటేశ్, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మేడిపల్లి, అక్టోబర్ 30: మండల కేంద్రానికి చెందిన బొంగోని చిన్న గంగారాం, విజయలక్ష్మి, మర్రిపెల్లి భానుచందర్‌కు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, లబ్ధిదారులకు బుధవారం కాంగ్రెస్ నాయకులు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేశ్‌రెడ్డి, నాగరాజు, లాజర్, నర్సయ్య, రాజేశ్, నవీన్, తోట రాజేందర్, వేములవాడ సాయితేజ, మ్యాకల రాజు తదితరులు పాల్గొన్నారు.

పంటలకు సాగు నీరందేలా చూడాలి

సారంగాపూర్, అక్టోబర్ 30: బీర్‌పూర్ మండలం రేకులపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద 400 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిందని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పంటలకు సాగు నీరందేలా చర్యలు తీసుకోవాలని బుధవారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కలెక్టర్ సత్యప్రసాద్‌కు లేఖ రాశారు. పది రోజులుగా నీళ్లు లేక వరి పొలాలు తడి ఆరిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.

మూగ యువతిని మోసం చేసిన వ్